మధ్యాహ్న భోజనం తనిఖీలు

బొంరాస్‌పేట్,డిసెంబరు 13,ప్రభాతవార్త ఃజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్‌లో విద్యా ర్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను తహసీల్దార్ పద్మవతి, విద్యా ధికారి హరిలాల్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజ నంను అందించడంతోపాటు పరిశుభ్రతను పాటించాలని మధ్యాహ్న భోజన ఏజేన్సి కమిటీ సభ్యులకు తహసీల్దార్ సూచించారు.బియ్యంలో పురుగులు లేకుండా శుభ్రంచేసి వంటవండాలని సూచించారు. ప్రతివారం 3రోజులు విద్యార్థులకు గుడ్లను అందించాలని, బియ్యం నాణ్యతగా లేకుంటే తిరిగి పంపాలని అవసరమైన జాగ్రత్తలను తీసుకోవాలని ఏజేన్సి సభ్యు లకు సూచించారు. మధ్యాహ్న భోజనం నిర్వహన,పర్యవేక్షణ కోసం ప్రతి రోజు నాలుగురి ఉపాధ్యా యులతో కమిటీ విధులను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా భోజనం చేస్తున్నరని ఎంఈఒ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవేన్యూ సిబ్బంది ఆర్ఐ శిరిష, మల్లయ్య టీచర్,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

పరిగికి రేపు మంత్రులు రాక

పరిగి డిసెంబర్ 13 ప్రభాతవార్త : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ , మండల అధ్యక్షు లు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి మాట్లాడుతూ రేపు అనగా 15వ తేదీ ఆదివారం, పరిగి, కుల్కచర్లలో జరిగే మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క, దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు అతిథులుగా పాల్గొంటున్నారని పత్రికా సమావేశంలో తెలిపారు.పరిగి పట్టణంలో ఐదు కోట్ల రూపాయలతో మునిసిపల్ బిల్డింగ్ శంకుస్థాపన, రెండు కోట్లతో బంజారా భవన్ , 6 కోట్లతో లక్నపూర్ రోడ్ శంకుస్థాపన కార్యక్రమాలలో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ ఆయూబ్, డైరెక్టర్లు యాదవ రెడ్డి, చిన్న నరసింహులు, అనెం ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, రామ కృష్ణ, రాజ పుల్లా రెడ్డి, శాంత కుమార్, మాధవ్ రెడ్డి, గోపాల్, ఆనంద్,యేజాజ్ గణిమోని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తండ్రిని చంపిన నేరస్తుడికి జీవిత ఖైదు

ఆదిభట్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త: ఎనిమిది నెలల క్రితం తండ్రిని చంపిన కొడుకుకు కోర్టు జీవిత ఖైదు విధించిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఆదిభట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తిరుపతి రవీందర్ తుర్కయంజాల్ లోని ఆరెంజ్ ఆవెన్యూ కాలనీ నందు నివ సిస్తూ ఉండేవాడు. అతని పెద్ద కొడుకు తిరుపతి అనురాగ్ గంజాయి కి అల వాటు పడి ఏ పని చేయకుండా ఇంట్లో ఉండి తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తూ ఉండేవాడు. తండ్రి పదే పదే పని చేసుకోమని హెచ్చరించిన వినేవాడు ఇలా ప్రతిసారి తండ్రి ఏదో పని చేసుకో మని చెప్పడంతో కోపం పెంచుకున్న అనురాగ్ పథకం ప్రకారం 4/4/2024 రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తిరుపతి రవీందర్ ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో ముందే తనతో పాటు తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. మృతుడు మంటలకు తాళలేక రోడ్డుమీద పరిగెత్తగా పెద్ద బండరాయితో తలపై వేసిన హత్య హత్య చేసి అప్పట్లో రాష్ట్రంలో సంచలనం అయ్యింది. ఆదిభట్ల పోలీసు ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి గారు 24 గంటల్లోపు నేరస్తుని పట్టుకొని రిమాండ్ కు పంపడం జరిగింది. పరిశోధనలో 20 మంది సాక్షులను విచారించి 18/7/2024 నా నేరస్తుల మీద చార్జి షీట్ దాకాలు చేసినారు. నేరస్థుడు జైలు నుండి బెల్ మీద రాకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రాసిక్యూషన్ తరపున కోర్టులో మొత్తం 20 మంది సాక్షులను ప్రవేశపెట్టి 13/12 /2024 రోజున నేరస్తుడికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల ఫైన్ శిక్ష విధించినట్లు తెలిపారు.

నకిలీ డాక్యుమెంట్‌లతో భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తికి రిమాండ్

మొయినాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : నకిలీ డాక్యుమెంట్‌లతో హైద్రా బాద్ కూకట్‌పల్లికి చెందిన బోట్టు రఘు అనే వ్యక్తి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది, మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి నగరానికి చెందిన నర్సింహ గౌడ్‌కు చెందిన 455 గజాల ప్లాట్‌కు సంబంధించిన నకిలీ పత్రాలు సృష్టించి, సబ్‌రిజిస్ట్రార్ తో చేతులు కలిపి రిజిస్ట్రేషన్ చేయించుకొని పరారీలో ఉన్నారు, బాధితుడు నరిసింహ గౌడ్, ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసులో సమగ్ర విచారణ చేపట్టారు, నకలీ పత్రాలతోనే రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తేలడంతో పోలీసులు నకిలి యజమానిని గాలించడానికి రంగంలో దిగి నకిలీ డాక్యుమెంట్‌లను సృష్టించి, సబ్‌రిజిస్టార్‌కు లక్షల్లో లంచాలు ఇచ్చి మేన్‌జ్‌చేసి ఈ తతంగానికి కంతటికి సూత్రదారి అయిన బోట్టు రఘు అనే వ్యక్తిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు, ఇట్టి చర్యలకు పాల్పడిన వ్యక్తి పై నమోదైన కేసులు, తేది 13 సమయం 12 గంటలకు సి.ఆర్ నెం 303,2023 యూ,ఎస్ 419,420,467,468,471, 506, ఆర్.డబ్లూ 34, ఐపిసి సెక్షన్ కింద నిందితుడు బొట్టురఘు (64) హైద్రాబాద్ కూకట్‌పల్లికి చెందిన వ్యక్తిని రిమాండ్ నిమిత్యం అరెస్టు చేసి కోర్టు యందు హజరుపరిచారు.

గుండెపోటుకు గురైన రైతుకు పరామర్శ

సంగారెడ్డి జైలు దగ్గర రైతు కుటుంసభ్యులు

బొంరాస్‌పేట్,డిసెంబర్13,ప్రభాతవార్త ఃసంగారెడ్డి సెంట్రల్ జైలులలో ఖైదీగా ఉన్న గిరిజన రైతు హార్యనాయక్‌కు గుండెపోటు రావడంతో దోపిడి దొంగకు బేడీలు వేసనట్లుగా బేడీలువేసి ఆసుపత్రి తరలించడాన్ని బిఆర్ఎస్ నాయకులు నర్సింహనాయక్ ఖండించారు.ఈ సందర్భంగా శుక్రవారం రైతు కుటుంబ సభ్యులతో కలిసి సంగారెడ్డి జైలుకు వెళ్ళి పరమర్శించడం జరిగిందని తెలిపారు. లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం క్రూరత్వం,అక్రమంగా అరెస్టుచేసి ఇబ్బం దులు పెట్టడంతోనే జైల్లో గుండెపోటు రావడం జరిగిందన్నారు. గురువారం నిమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమితం తీసుకువెళ్ళిన జైలు సిబ్బంది అతని ఆరోగ్యం నిలకడగా ఉందని తిరిగి జైలుకు తీసుకురావడం జరిగిందన్నారు.ఈ విషయం తెలిసిన కుటుంబసభ్యులు శోకసంద్రంతో విలవిలలాడిపోయారు.ఆ సమయంలో అడ్వకేట్ సరసింహ వారి కుటుంబసభ్యులను పరమర్శించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జైపాల్‌నాయక్, కుటుంబసభ్యులు దేవిబాయి,రూప్లనాయక్,లక్ష్మిబాయి,తదితరులు పాల్గోన్నారు.

వార్షిక రుణప్రణాళిక, బ్యాంకుల పనితీరుపై సమీక్ష

వార్షిక రుణ ప్రణాళిక, బ్యాంకుల పనితీరుపై సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త,పాల్గొన్న లీడ్‌బ్యాంక్ మేనేజర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 13, ప్రభాతవార్త

వార్షిక రుణ ప్రణాళికపై, బ్యాంకుల పనితీరుపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త సమీక్షించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో త్రైమాసికానికి 2024 డిసిసి/డిఎల్ఆర్‌సి సమావేశం అదనపు కలెక్టర్ రాధికగుప్త అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ జరిగిన వార్షిక రుణ ప్రణాళిక (ఎసిపి) కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రయోజిత పథకాలు, ఎజెండ అంశాలపై ఆమె సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సమీక్షా సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఒ తాన్యా సంగ్మా, నాబార్డు డిడిఎం అఖిల్‌పున్నా, కెనరా బ్యాంకు జిల్లా అధికారి మనోజ్‌మీనా, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ (ఎల్‌డిఎంసి) శివప్రసాద్, అన్ని ప్రభుత్వ లైన్ డిపార్ట్‌మెంట్ హెడ్‌లు, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

ఆర్డీవో వాసు చంద్ర

ధారూరు,డిసెంబర్ 13, ప్రభాతవార్త: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని వికారాబాద్ ఆర్డిఒ వాసుచంద్ర సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ హాస్టల్లో తహసిల్దార్ సాజీద బేగం, ఎంపీడీవో నరసింహులుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల వంటగదిలో బియ్యం, కూరగాయలు తదితర వంట సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఒ మాట్లాడుతూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. హాస్టల్ సిబ్బంది, విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాను పనిచేయడం లేదని వాటికి మరమ్మతులు చేయించాలని తెలిపారు. త్వరలో సీసీ కెమెరాలు మరమ్మతులు చేయించాలని అధికారులకు చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకోరావాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయనతోపాటు మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, డిప్యూటీ తాసిల్దార్ విజయేందర్, హాస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సృజనాత్మకతను వెలికి తీయడానికే వైజ్ఞానిక ప్రదర్శనలు

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్,డిసెంబర్ 13, ప్రభాతవార్త: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ కతను వెలికితీయడానికి సైన్స్ ఫేర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో దాదాపు 2 వేల మంది విద్యార్థులు పాల్గొని, 398 ప్రదర్శనలను ప్రదర్శిం చారు. ఇందులో రాష్ట్రస్థాయికి 6 ప్రదర్శనలు ఎంపిక కాగా, జిల్లా స్థాయిలో పలు విభాగాల్లో 55 ప్రదర్శనలు ఎంపిక చేశారు. శుక్రవారం జరిగిన వైజ్ఞా నిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్యతిథిగా హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక కాలంలో సైన్స్ టెక్నాలజీ అనేవి మనుషుల జీవితాలలో భాగం అయ్యాయని అన్నారు. నేడు మనం ఉపయోగిస్తున్న ప్రతి వస్తువు..పరిశోధనల ద్వారా ఆవిష్కరించబడ్డాయని తెలిపారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచనలు చేయాలని, అప్పుడే మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. న్యూటన్, ఐన్‌స్టీన్, సివి.రామన్ ఇలా భిన్నంగా ఆలోచనలు చేసి గొప్ప శాస్త్రవేత్తలు అయ్యారని ఆయన తెలిపారు.

విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు అంతం లేదని, ప్రస్తుతం వాడుతున్న వాటికంటే ఇంకా ఆధునిక సౌకర్యవంతమైన వస్తువులు వస్తే వాటికి డిమాండ్ ఉంటుందని ఆయన చెప్పారు. వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఏకంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచి నాణ్యమైన భోజనం అందించడం తోపాటు కాస్మోటిక్ చార్జీలు, మెరుగైన ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్లు వ్యయంతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ పాఠ శాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఇందులో భాగంగా మొదటగా వికారాబాద్‌కు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరైనట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో వైజ్ఞానిక సైన్స్ కేంద్రం ఏర్పాటు కానుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకుంటూ ఉన్నత శిఖరాల ు అధిగమించాలన్నారు. ఇంట్లో అమ్మ చేసే పెరుగు తయారేలో సైతం సైన్స్ ఉంటుందని, సైన్స్ ను గమనిస్తే ఎన్నో విషయాలు బోదపడుతాయని ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా 23 కోట్ల రూపాయల వ్యయంతో 786 పాఠశాలల్లో కావలసిన మౌలిక సదుపా యాలను కల్పించడం జరిగిందని, మిగతా 216 పాఠశాలలో పూర్తి దశకు చేరుకున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు గురుకుల పాఠశాలలో 88 లక్షల వ్యయంతో మరమ్మత్తుల పనులను చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాల్, డీఈఒ రేణుకాదేవి, కొత్తగడి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సాయిలత, జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్, ప్రైవేట్ పాఠశాల రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి, వైజ్ఞానిక ప్రదర్శనల న్యాయ నిర్ణేత ముత్తారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు లేకుండా చూడాలి

మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

ఆదిభట్ల డిసెంబరు 13 ప్రభాతవార్త: ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ పురపాలక పాలకవర్గ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎలక్ట్రిసిటీ సంబంధించిన సమస్యలను రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్య లు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు, మిషన్ భగీరథ వాట ర్ కొత్తగా ఏర్పడిన కాలనీలలో సరఫరా కావడం లేదని కౌన్సిలర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని త్వరలో అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించి సమ స్యను పరిష్కరిస్తామన్నారు, మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తామన్నారు, ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతా మన్నారు, గత సరసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను విజయ వంతంగా పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు, మన ఆదిభట్ల ప్రాంతా నికి ప్రపంచ స్థాయి గుర్తింపు రావడానికి ఎనలేని కృషిచేసిన రతన్ టాటా గారిని వారి సేవలను గుర్తు చేస్తూ ఓ ఆర్ ఆర్ నుండి ఆదిభట్లకి వెళ్లే రోడ్డు

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి

మార్గాన్ని రతన్ టాటా మార్గా నామకరణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామన్ల యాదగిరి, కౌన్సిలర్లు కుంట్ల మోనిక ఉదయపాల్ రెడ్డి, నారాని మోనిక సుధాకర్ గౌడ్, మర్రి అర్చన రామ్ రెడ్డి, కంతి సంధ్యా దయాకర్, నల్లవోలు లావణ్య పాండు రంగారెడ్డి, కోరేకలమ్మ జంగయ్య,వనం శ్రీనివాస్,కోల నాగేష్, కొప్పు కృష్ణం రాజు మరియు మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపిన ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర,జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

రాష్ట్ర ఏఐవైఎఫ్ కార్యదర్శి ధర్మేంద్ర

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఏఐవైఎఫ్ కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం ముందు జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల (సమ్మెలో భాగంగ) ధర్నా కార్యక్రమం జరిగింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 83మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర కమిటీ సూచనల మేరకు సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. కలెక్టరేట్ వద్ద చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ నుంచి వారు విచ్చేసి సంఘీభావం తెలిపి మద్దతు పలికారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగ రంగోలి వేసి నిరసనలు తెలిపారు. ఆ తరు వాత పాటల రూపంలోనూ వారి గోడును వినిపించారు. ఈ సందర్భంగ రాష్ట్ర ఏఐవైఎఫ్ కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సిఎం ఉద్యోగులకు పక్షపాతిగ వ్యవరించాలని, ద్వితీయ శ్రేణి ఉద్యోగులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యాశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని వారు కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు నాడు టిపిసిసి అధ్యక్షునిగా ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని పరిష్కరించాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి డిమాండ్లను సమస్యలను ఏఐవైఎఫ్ నాయకులకు రాతపూర్వకంగ అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులుగా కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐ ఎస్‌లు, సిఆర్‌పిలు, ఐఇఆర్‌పిలు, పిటిఐలు, మెసెంజర్లు సమ్మెలో కొనసా గుతున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షులు ఫణికుమార్, ఉపాధ్యక్షులు దేదీప్య,కోశాధికారి మల్లేశ్, సుధారాణి,ఇందిరా, క్రిష్ణ, జగదీశ్, నిర్మల, సత్యనారాయణ, కిరణ్, స్వామి, మధులతతో పాటు పలువురు సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

మా వాళ్లను విడిచి పెట్టండి.. లగచర్ల రైతులు

నెల రోజులు గడిచినా విడిచిపెట్టరా..
గిరిజనులపై కక్ష ఎందుకు..?
లగచర్లగేట్ వద్ద ధర్నాలో గిరిజన రైతులు

రోడ్డుపై బైఠాయించిన గిరిజన మహిళలు

దుద్యాల,డిసెంబర్ 13, ప్రభాతవార్త: దుద్యాల మండలంలోని లగచర్ల ఘటనలో నెలరోజుల నుంచి జైలు శిక్ష అ భవిస్తున్న రైతులను కేసులు మాఫీ చేసి విడుదల చేయాలని రోటిబండ తాండ మహిళలు శుక్రవారం రోడ్డెక్కారు. లగచర్ల చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించారు. సంగారెడ్డి జైలులో ఉన్న హీర్యానాయక్‌కు బుధవారం గుండెపోటు రావడంతో వారి కుటుంబ సభ్యులు, మిగతా ఖైదీల కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. హీర్యానాయక్‌కి గుండెపోటు అని తెలియడంతో జైలులో ఉన్న తమ వారికి కూడా ఇలాగే ఏదైనా జరిగితే మా కుటుంబాలకు దిక్కెవరనీ, జైలులో నిర్భంధించిన అందరినీ భేషరతుగా కేసులు కొట్టివేసి, విడుదల చేయాలని రోటిబండ తాండ మహిళలు శుక్రవారం రోడ్డు పైకి వచ్చి ధర్నా చేయడానికి పూనుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, కొద్ది రోజులు ఆగితే సమస్య సద్దుమనుగు తుందనీ, అందరికీ న్యాయం జరుగుతుందని, ఇక్కడి మహిళలు రైతుల సమ స్యలు ప్రభుత్వం దృష్టికి చేరవేసి మీకు న్యాయం జరిగేందుకు తమవం తు కృషి చేస్తామని పోలీసులు సర్ధిచెప్పడం తో ధర్నా విరమించుకున్నట్లు అక్కడి మహిళలు తెలిపారు. అనంతరం మహిళా రైతులు మాట్లాడుతూ, కాయకష్టం చేసుకుని కడుపు నింపుకునే మాపై ప్రభుత్వం కక్ష్య గట్టి తమ భర్తలను, కొడుకులను జైల్లో నిర్భందించి, గూడుచెదిరిన పక్షుల వలే చేసిందని వాపో యారు. మేం ఎవరి జోలికి పోలేదని, ఎవరి నుండి ఏం ఆశించలేదనీ, ఎవరి సహకారం మాకవసరం లేదని అన్నారు. ప్రభుత్వం మా భూముల జోలికి రాకుండా, ఎవరు భూములు ఇస్తారో వారివి తీసుకుని తమ కార్యకలాపాలను కొనసాగించాలని అన్నారు. కలో, గంజో తాగి తమ పనులు తాము చేసు కుంటున్న..తమ భర్తలను, కొడుకులను జైల్లో ఉంచడం వల్ల జైలులో వారు రోగాల బారిన పడుతున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. వారు లేకపోవడంతో ఇక్కడ ఆందోళన చెందుతూ మేం రోగాల బారిన పడుతున్నామనీ, ఆవేదన వ్యక్తంచేశారు.

మా భర్తలకు ఆరోగ్యం బాగాలేదు..

లగచర్ల గ్రామానికి చెందిన తుడుం గోపాల్, నీలి రవిలకు ఆరోగ్యం బాగాలే కుండెననీ, ఆరోగ్యం బాగోలేదని చెప్పినా వినకుండా పోలీసులు తీసుకెళ్లి జైల్లో నిర్భంధించారనీ వారి భార్యలు అంటున్నారు. నీలి రవి కి కిడ్నీలో రాళ్ళు ఉన్నాయని, ఎలా ఇబ్బంది పడుతున్నారోనని ఆయన భార్య సువర్ణ దిగులు చెందుతున్నారు. ఆమె ఒక పాప, ఒక బాబు ఉన్నారని, వారు నాన్న కోసం ఏడుస్తున్నారనీ తా ు కన్నీరు పెట్టుకుంది. తుడుం గోపాల్‌కు గత పది నెలల క్రితం ఆపరేషన్ అయిందని, ఇంకా మందులు వాడేవాడనీ, పోలీసులు జైల్లో బందించారనీ, ఇప్పుడు ఆరోగ్యం ఎలా ఉందోననీ, ఇంటి దగ్గర పిల్లలను సాకడం, పొలం పనులు చూసుకోవడం ఇబ్బందికరంగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా జైలులో నిర్భంధించిన అందరినీ, కేసులు తొలగించి, జైలు నుంచి విడుదల చేయాలని లగచర్ల, రోటిబండ తాండ మహిళలు ముక్తకంఠంతో చెబుతున్నారు. ప్రభుత్వం తమ భూముల జోలికి రావొద్దనీ విజ్ఞప్తి చేస్తున్నారు.

అన్నం పెట్టే రైతుకు బేడీలు వేయడం ఏమిటి?

బొంరాస్‌పేట్,డిసెంబర్13,ప్రభాతవార్త ఃదేశానికి అన్నం పెట్టే రైతుకు బేడీలు వేయడం ఏమిటి అని బొం రాస్‌పేట్ మండల బిసిసెల్ అధ్యక్షు లు రవిగౌడ్, మాజీ జడ్‌పిటీసి మహి పాల్ అన్నారు.దుద్యాల్ మండలం లగచర్ల ఘటనలో అరెస్టు అయిన వారిని సంగారెడ్డి జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హీర్యనా యక్‌కు గుండెపోటురాగా ఆసుపత్రికి తరలించే క్రమం లో పోలీసులు బేడీలు వేసితీసుకువెళ్ళడం అత్యంత క్రూరత్వమని అన్నారు. హీర్యనా యక్‌కు గుండెపోటు వచ్చిందని అతడికి ప్రభుత్వం మేరుగైన చికిత్స ను అందించకపోవడంతో మళ్ళీ గుండెపోటు రావడం జరిగింద న్నారు. రైతును రాజు చేస్తానని చెప్పిన కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేసి హీనంగా చూడటం నరికాదన్నారు.ఎట్టేడన్న పెట్టేరైతన్నకు బేడీలు వేయడమే ప్రజాపాలనన,ఇది ఇందిరమ్మ రాజ్యమా అన్నారు.గుండె నొప్పితో బాధపడుతున్న చూడకుండా బేడీలువేసి తీసుకుపోవడం అవాంఛనీయమని ఇది ప్రభుత్వ క్రూరమనస్తత్వానికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

జైలులోఉన్నరైతులను వెంటనే విడుదల చేయాలి

విలేకరులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

దుద్యాల,డిసెంబర్ 13, ప్రభాతవార్త: మండలంలోని, రోటి బ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన నెలాఖరి వరకు పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశించారు. శుక్రవారం సమీకృత కార్యాలయ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో, పట్టణ ప్రాంతంలో వచ్చిన దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు, వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తిచేయాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని, ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పరిశీలించవచ్చని తెలిపారు. దరఖాస్తుదారు బిపిఎల్ కార్డు వర్గం, ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం, చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి పరిస్థితిపై లోపల, బయట ఫోటోలు, కొత్తగా నిర్మించ తలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్‌లో అప్లోడ్ చేసే విధానం పై అవగాహనా కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్లు, వార్డ్ ఆఫీసర్స్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్‌లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యాన్ని ప్రభుత్వానికి చెల్లించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: యాసంగి 22-23, వానాకాలం 23-24 సంవత్సరాలకు సంబందించి సీఎంఆర్ ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వానికి చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మిల్లర్లకు ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో జిల్లా మిలర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో సీఎంఆర్ ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వానికి చెల్లించాల్సిందిగా దేశించారు. చెల్లించని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వానకాలం 2024-25 సంవత్సరానికి సీజన్‌కు సంబంధించి వరి ధ్యానం సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు కేంద్రాల నుండి దిగుమతి చేసుకోవలసిందిగా కోరారు. దిగుమతి చేసుకున్న ధ్యానంకు వెంటనే మిల్లు యొక్క రసీదు అందజేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ మోహన్‌బాబు, డీఎం సివిల్ సప్లై విజయలక్ష్మి, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక అందజేత

కేశంపేట డిసెంబర్ 13 ప్రభాత వార్త కేశంపేట మండల పరిధిలోని కొండ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన పోలె పోగు హారిక శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు. కానం ప్రేమ్ కుమార్ గౌడ్. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలను అందజేశారు.

కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరణ

కొడంగల్ రూరల్,డిసెంబర్ 13 ప్రభాత వార్త కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించరు. ప్రిన్సిపల్ గా డా. బి. శ్రీనివాస్ రెడ్డి కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపల్ గా డా. బి. శ్రీనివాస్ రెడ్డి నేడు భాద్యతలు స్వి క రించారు షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచే స్తున్న అయన పదోన్నతి పై ఇక్కడ నియమితులయ్యారు. తాను వికారా బాద్ జిల్లాకే చెందిన వాడినని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సేవచేసే చదువు చెప్పే అవకాశం లభించడం తన అదృష్టమన్నారు. కళాశాల అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేస్తానని అయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొని ఆయనను సాద రంగా ఆహ్వానించారు.

కొడంగల్ విద్యార్థినికి ప్రథమ బహుమతి

కొడంగల్ రూరల్,డిసెంబర్ 13 ప్రభాతవార్త కొడంగల్ విద్యార్థికి త్రికోణమితి అనే అంశంలో ప్రథమ బహుమతి. వికారాబాద్ జిల్లాలో రెండుల నుంచి జరిగినటువంటి సైన్స్ ఫెయిర్లో ప్రథమ బహుమతి సాధిం చిన కొడంగల్ విద్యార్థి. కొడంగల్ మండలం అంగడి రాయచూర్ జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి నవ్యశ్రీ కి గణిత శాస్త్రంలో త్రికోణమితి అనే అంశంపై సైన్స్ ఫెయిర్ ప్రదర్శించింది ఇందుకు గాను నవ్యశ్రీ అనే విద్యార్థికి ప్రథమ బహుమతి లభించింది, ఈ బహుమతిని సభాపతి గడ్డం ప్రసాద్ అందజేశారు, గణిత శాస్త్రాన్ని బోధించిన ఉపాధ్యాయురా లు సత్య గీతను సభాపతి గడ్డం ప్రసాద్ అభినందించారు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తోటి విద్యార్థులు నవ్యశ్రీ ని అభినందించారు.

విద్యార్థులకు మినూ ప్రకారం భోజనం అందించాలి

చిన్నశంకరంపేట,డిసెంబర్ 13,ప్రభాతవార్త: వసతి గృహంలోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేటలోని ఎస్టీ వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. నేడు వసతి గృహంలోని విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వసతి గృహంలోని విద్యార్థులకు అందించే భోజనం, క్రమశిక్షణ, చదివించడం, వసతుల కల్పన వంటి అంశాలపై వారితో చర్చించనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

చిన్నశంకరంపేట,డిసెంబర్ 13,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధి మడూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా తమ సమస్యలను మాత్రం పరిష్కరించకపోవడం సరికాదన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: జిల్లాలోని ఎస్సి, బీసీ, మైనార్టీ, గిరిజన అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో శనివారం నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం కల్లెక్టరేట్ కాన్ఫరె న్స హాలు నుంచి అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై ప్రత్యేక అధికారులు, హాస్టల్ వార్డెన్‌లు, ఏం పి ఓ లు వివిధ శాఖల అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో శనివారం 93 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. వంట శాలలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్స్ పిల్లల తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని ఆదేశించారు. ప్రముఖులు వస్తారని లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. భోజనం క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని ఆదేశించారు. స్పెషల్ అధికారులు ప్రతి హాస్టల్ కు వెళ్లి రైస్‌ను చెక్ చేసుకోవాలని, అన్ని ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఎదురైనా మా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలలలోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు సంతోషంగా పాల్గొనేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఏమి మెనూ ఇస్తున్నామో తల్లితండ్రులకు తెలియాలని, ఆ క్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి హాస్టల్‌లో ఏర్పాట్లు చేయాలి, ప్రణాళిక ప్రకారం చేయాలని, ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండ చూడాలని ఆదేశించారు. హాస్టల్, రెసిడెన్సీయల్ వారీగా ఎంత మంది పిల్లలు, సిబ్బంది ఎంత మంది ఉన్నారని, ప్రతి హాస్టల్‌లో చేసిన ఏర్పాట్ల ఫోటోలను పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యానాయక్, సుధీర్ , డీఆర్‌డీఓ శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి మల్లేశం, బీసీ వెల్ఫేర్ అధికారి ఉపేందర్, హనుమంత రావు , మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

ఘట్‌కేసర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల (టిజిఎస్‌డబ్ల్యుఆర్ఎస్) జూనియర్ కళాశాల (ఉప్పల్)లో శుక్రవారం జరిగిన 'వాయిస్ ఫర్ గర్ల్స్' 'బాయ్స్ ఫర్ చేంజ్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ బి.వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 13 నుంచి 22 వరకు కార్యక్రమం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు విద్యపై ఎక్కువ సమయాన్ని కేటాయించి ప్రభుత్వానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ఈసందర్భంగా బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌కెఎం.బాషా, కార్యక్రమ ఇంచార్జ్ లోహిత్, ఎదులాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు సామల అమరేందర్, ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, సహకార సంఘం మాజీ డైరక్టర్ జవాజి సత్తయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఎన్ఎస్‌యుఐ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుల చందుపట్ల సాయిచరణ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మజ్దూర్ యూనియన్ విజయోత్సవ ర్యాలీ

ఘట్‌కేసర్‌లో విజయోత్సవర్యాలీ నిర్వహిస్తున్న రైల్వేకార్మికులు

ఘట్‌కేసర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో శుక్రవారం మజ్దూర్ యూనియన్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల జరిగిన రైల్వే సౌత్ సెంట్రల్ రైల్వే యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ భారీ మెజారిటీతో ప్రత్యర్థి యూనియన్ ఎంప్లాయిస్ సంఘంపై విజయం సాధించింది. ఈఎన్నికల్లో గత మూడు నెలలుగా జోనల్ నాయకత్వం, డివిజనల్ నాయకత్వం, ఘట్‌కేసర్ బ్రాంచీ నాయకత్వం అందరి సమిష్టి కృషితో భారీ మెజారిటీతో గెలుపుకు నాంది పలకడం జరిగిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్‌లో సిపిడబ్ల్యూ కార్యాలయం నుంచి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వరకు వచ్చి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి బొల్లెపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి అన్నపూర్ణ, కోశాధికారి ఎ.ప్రవీణ్‌కుమార్, సమాయ కార్యదర్శి బి.హరిప్రియ, యూత్ కన్వీనర్ ఎస్.అనుమేశ్‌కుమార్, ఎం.శ్రీకాంత్, వి.అశోక్, ఎం.సన్నికుమార్, ఎం.శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, సంజీత్, మాధవి, సుజాత, ఇమ్రాన్, జక్కిబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజరోహణ కార్యక్రమం

తలకొండపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త: గ్రామ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఘనంగా ధ్వజరోహణము కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి గారు వైస్ చైర్మన్ అమృత గారు డైరెక్టర్లు స్వామి గౌడ్ గారు వెంకటయ్య గారు యాదయ్య గారు జంగిల్ గారు గుడి ప్రధాన అర్చకులు నరసింహ చారి గారు జిల్లెల్ల అమృతమ్మ గారు జిల్లెల్ల ప్రేమలత గారు గ్రామ పెద్దలు పెద్దలు హరి మోహన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి మరియు ఎండోమెంట్ ఆఫీసర్లు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జియోట్యాగింగ్,ఇందిరమ్మ ఇండ్ల సర్వే సమావేశం

అత్తాపూర్ డిసెంబరు13,ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో కార్పొరేటర్లు,వివిధ పార్టీ నేతలతో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని జియోట్యాగింగ్ పై డిసి రవి కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్‌లో చేపట్టబోయే జియో టాకింగ్,ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై డిసి చర్చించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జ్ ,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జియో టాకింగ్ విధానంపై తగిన సూచనలను సలహాలు డిసికి తెలియజేశారు. డివిజన్లో పరిధిలో అధికారులు సరైన అవగాహనతో స్థలాలు, వాగులు,కమ్యూనిస్టు , బిల్డింగులు ,అద్దె భవనాలు తదితర బల్దియా పరిధిలోకి వస్తాయని ఈ యొక్క విషయంలో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు.దేవిధంగా జియో టాకింగ్ చేసి డిజిటల్ నంబరింగ్ విధానంపై స్థానిక కార్పొరేటర్ల సూచనలు తీసుకున్నారు. అనంతరం డిసి మాట్లాడుతూ...కార్పొరేటర్లు సలహాలకు సానూకులంగా స్పందించారు.సర్వేకు రాజకీయ నేతల పూర్తిగా సహకరించాలని కోరారు.

ప్రతిభ చూపిన విష్ణు ఉన్నత పాఠశాల విద్యార్థులు

నర్సాపూర్ డిసెంబర్ 13. ప్రభాతవార్త:మన సంస్కృతి నెట్ వర్క్ ఇండియా అధ్వర్యంలో నవంబర్ నెలలో 21,22 తేదీల్లో తెలుగు ,హింది లో 6 వ త రగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షలకు నర్సాపూర్ లోని విష్ణు ఉన్నత పాఠశాలలోని 91 మంది విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షలు రాశారు. ఈపరీక్షల్లో విష్ణు ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చూపారు. ఈమేరకు ఈ పాఠశాలలో 9 వతరగతి చదువుతున్న కె.భవ్యశ్రీ తెలుగులో 100 కు 94 మార్కులు సాధించి రాష్ట్ర తృతీయ స్థానాన్ని పొందారు. అదేవిదంగా ఇదే పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న మిర్జా అబ్దుల్లా బేగ్ హిందిలో 100 మార్కులకు 94 మార్కులు సాధించి రాష్ట్ర తృతీయ స్థానం పొందారు. హైద్రాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ అధ్వర్యంలో శుక్రవారం పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి తెలంగాణ ప్రముఖ కవి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ,సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ లు హాజరయ్యారు.ఈ ప్రతిభా పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ధృవ పత్రాలు, నగదు బహు మతులను వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈమేరకు తెలుగు ,హిందిలో ప్రతిభ చూపిన విద్యార్థులను విష్ణు పాఠశాల ప్రదానోపాధ్యాయుల కె.జామి, ఉప ప్రదానోపాధ్యాయులు విశ్వనాథ్, తెలుగు, హింది అధ్యాపకులు, ఇతర ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్యం ప్రతిభ చాటిన విద్యార్థులు భవ్యశ్రీ, మీర్జా అబ్దుల్ బేగ్ లను అభినందించారు.

మహిళా హత్యాయత్నం కేసును ఛేదించిన చెన్‌గోముల్ పోలీసులు

పెళ్లి చేసుకోవాలని పట్టుబట్టినందుకే హత్యాయత్నం
మహిళపై దాడి చేసింది తండ్రీకొడుకులే
విలేకరుల సమావేశంలో పరిగి డిఎస్పీ శ్రీనివాస్ వెల్లడి

పూడూరు మండలం చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో నిందితును చూపిస్తున్న డిఎస్పీ శ్రీనివాస్,సిఐ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

పూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త : ఈ నెల 10వతేదీన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ సమీపంలో గుర్తుతెలియని దుండగులు మహిళ గొంతుకోసి హత్యాయత్నం చేసిన కేసును చెన్‌గోముల్ పోలీసులు అనతికాలంలోనే ఛేదించారు.శుక్రవారం చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో పరిగి డిఎస్పీ శ్రీనివాస్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి,ఎస్ఐ మధుసూధన్‌రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.పటేల్‌నగర్,బండ్లగూడ,చంద్రాయణగుట్ట,హైద్రాబాద్‌కు చెందిన బీబీ ఫాతిమా (40)కు ఇద్దరు పిల్లలు వారికి పెళ్లిళ్లుకూడా అయ్యాయి.భర్త మక్బూల్ హుస్సేన్ 8 సంవత్సరాల క్రితం ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదు.గత 4నెలలనుండి అక్కడ ఆమె ఒక్కతే నివాసం ఉండి లేబర్‌పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది.అయితే మెదక్‌జిల్లా శంకరంపేట్ మండల కేంద్రానికి చెందిన సొగొల్ల రాజ్‌కుమార్ (51)తన కొడుకు శ్రీను (21),తనబార్యతో కలిసి బీబీ ఫాతిమా ఇంటిపక్కనే గత రెండునెలలుగా కిరాయికి ఉంటూ లేబర్‌పని చేస్తున్నారు.ఈ క్రమంలో బీబీ ఫాతిమాకు రాజ్‌కుమార్‌తో పరిచయం ఏర్పడి అక్రమసంబంధానికి దారితీసి తనను పెళ్లిచేసుకోవాలని ఫాతిమా పట్టుబట్టింది.ఈ విషయం రాజ్‌కుమార్ బార్య,పిల్లలకు తెలియడంతో తరచూ అతని ఇంట్లో గొడవలు జరిగేవి.దీంతో బీబీ ఫాతిమాను ఎలాగైనా అంతమొందించి వదిలించుకోవాలని తలచిన రాజ్‌కుమార్ ఈ నెల9వతేదీన తన కొడుకు శ్రీనుతోకలిసి పథకం పన్ని మన్నెగూడ సమీపంలో పనిచూయిస్తానని బీబీ ఫాతిమాకు నమ్మించి,నగరంలోని హరాంఘడ్ నుండి బస్సులో ముగ్గురు కలిసి మన్నెగూడకు చేరుకున్నారు.రాత్రి సమయంలో విస్తమ్‌స్కూల్ ఎదురుగా ఉన్న మామిడి తోటలోకి తీసుకువెళ్లి అక్కడ ముగ్గురు కలిసిమధ్యం సేవించారు.ఇదే అదనుగా భావించిన రాజ్‌కుమార్ బీబీ ఫాతిమాను పట్టుకోగా,అతని కొడుకు శ్రీను తనజేబులోని చాకుతో బీబీ ఫాతిమాగొంతుపై కోయడంతో తీవ్రరక్తగాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లింది.దీంతో బీబీ ఫాతిమా మృతిచెందిందని భావించిన నిందితులు రాజకుమార్,శ్రీనులు బాదిత మహిళాపై ఉన్న రెండుజోళ్ల వెండి మెట్టెలు,పట్టగొలుసులు,రూ.200 తీసుకొని,ఎలాంటి ఆనవాళ్లులేకుండా ఉండేందుకు బాదితురాలి బుర్కా,ఆధార్‌కార్డు,పర్సు,బట్టలను కాల్చివేసి రోడ్డుపై వెళుతున్న కారును లిఫ్ట అడిగి హైద్రాబాద్‌కు పారిపోయారు.ఈనెల 10వతేది ఆదేరోజు తెల్లవారుజామున స్పృహలోకి వచ్చిన బాదితురాలు బీబీ ఫాతిమా ఉదయం సుమారు 7గంటల ప్రాంతంలో మన్నెగూడ చోరస్తాలోని ముదావత్ అనీల్ హోటల్ దగ్గరకు వచ్చి తనపై చాకుతో దాడిచేశారని చేయిసైగలతో వివరించి అపస్మారకస్తితిలోకి వెళ్లగా,అనీల్ ఇచ్చిన సమాచారంమేరకు చెన్‌గోముల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చికిత్సనిమిత్తం 108అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం సోషల్ మీడియాద్వారా తెలుసుకున్న బాదితురాలి కుమారులు షేక్‌అలీ,షేక్‌షాలు చికిత్స పొందుతున్న బీబీ ఫాతిమాను చూసి దాడికి గురైంది తమతల్లే అని నిర్ధారించుకొన్నారు.ఇఎన్‌టి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీబీ ఫాతిమాకు ప్రాణాపాయంలేదని, ప్రస్తుతం మాట్లాడే స్థితిలోలేదని,ముదావత్ అనీల్ పిర్యాదుమేరకు కేసునమోదు చేసుకున్న చెన్‌గోముల్ పోలీసులు బీబీ ఫాతిమాపై హత్యాయత్నం చేసిన నిందితులు రాజ్‌కుమార్,అతని కుమారుడు శ్రీనులను అరెస్టుచేసి శుక్రవారం రిమాండుకు తరళించినట్లు వివరించారు.ఈ కేసును అనతి కాలంలోనే చేదించిన పరిగి సిఐ శ్రీనివాస్‌రెడ్డి,చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డిలను డిఎస్పి అభినందించారు.

ఆరోగ్య సేవలు అందించేందుకు సంరక్షణ వినూత్న కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాధస్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 13, ప్రభాతవార్త

మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ప్రధానంగ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించటానికి ఆరోగ్య సంరక్షణకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంధసంస్థల, పలువురి చేయూతతో ఆరోగ్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాధస్వామి పేర్కొన్నారు. రాష్ట్రంలోనే మేడ్చల్ జిల్లాలో ఆరోగ్యపరంగ వినూత్న సేవా కార్యక్రమాలను అందరి సహకారంతో చేపడుతున్నామని ఆయన అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా విలేకరుల సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి మాట్లాడుతూ జిల్లాలో సృజనాత్మక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లా ప్రజల ఆరోగ్యంను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పాటు వివిధ స్వచ్ఛంధ సంస్థల చేయూతతో ఆరోగ్య సేవలు అందించటం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మేడ్చల్ జిల్లాలో అధిక జనాభా ఉన్నప్పటికీ ఆరోగ్యసేవలు అందించటంలో ముందుంటు న్నామన్నారు. సిఎస్ఆర్ ప్రోగ్రామ్స్ ద్వారా వివిధ గ్రూపుల భాగస్వామ్యం ద్వారా జిల్లా అధికారులు,

బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చదువుతో పాటు క్రీడానైపుణ్యం అలవరుచుకోవాలి
చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట డిసెంబర్ 13,ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు క్రీడానైపుణ్యం అలవరుచుకోవాలని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సీఎం కప్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. విజేతలను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా చదువుతో పాటు క్రీడా పైపుణ్యం కలిగిఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఉద్యోగాలల్లో క్రీడాకారులకు ప్రత్యేక కోటా కెటాయించి ఉద్యోగాలు భర్తిచేసే యోచనలో ప్రభుత్వం ఉన్నదని ఆయన చెప్పా రు. విద్యార్థి దశ విలువైనదని దానిని పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకున్న వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఆధిరోహిస్తారని హితవు పలికారు. ప్రభుత్వం నియోజకవర్గానికీ 150 కోట్ల రూపాయలతో అన్ని వసతులతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయన్ను దని దానిని మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక పాఠశాలలో నెలకోన్న సమస్యలను ప్రధానోపాధ్యాయుడు మల్లేశం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన ప్రహారిగోడ, అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రాంగణంలో శిథిలావస్థకు చేరుకున్న ఉపరితల బండాగారంను తోలగించి విషయం సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పోలీ సు రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ గీతాసింగ్, ఎంపీడీవో అనురాధ, విద్యా ధికారి అబ్దుల్ రహమాన్, ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, అధికార పార్టీ నాయకులు చేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్‌రెడ్డి, కందాడ నాగిరెడ్డి, న్యాలం ప్రకాశం, కళ్యాణ్‌రావు, అనంత్‌రెడ్డి, అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత, కేజీబీవీ ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.

మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి
ఎమ్మార్పీఎస్ డిమాండ్

మాట్లాడుతున్న ఎంఎస్పీ,ఎమ్మార్పీఎస్ నాయకులు

నవాబుపేట డిసెంబర్ 13,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో మంత్రి వర్గ విస్తరణ చేనున్న నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగకు మద్దతుగా శుక్రవారం మండల కేంద్రంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలువురు సినీయర్ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల దమాషా ప్రకారం మంత్రి వర్గ విస్తరణలో అదనంగా రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే అపారమైన నష్టం జరిగిందని ఇక నుండి మాదిగల వాటా బరాబర్ ఇవ్వాల్సిందేనని వారు అన్నారు. అదేవిధంగా వర్గీకరణ అమలు ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తిలో మాదిగల వాట అంధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా నాయకుడు జీ రవికుమార్‌మాదిగ, సినీయర్ నాయకులు రత్నంమాదిగ, దేవయ్య మాదిగ, చంద్రంమాదిగ, జాన్‌మాదిగ, రాంచంద్రయ్యమాదిగ, నర్సింలుమాదిగ, మండల ఇంచార్జీ కృష్ణమాదిగ, సుధాకర్‌మాదిగ, రమేష్‌మాదిగ, నాగేష్‌మాదిగ, నరేష్‌మాదిగ పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

శంకర్‌పల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త: ఆశా వర్కర్స్ యూనియన్ నూతన కమిటీనిసిఐటియు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు శంకర్పల్లి మండల అధ్యక్షురాలిగా నాగమణి, ప్రధాన కార్యదర్శిగా భవాని, కోశాధికారిగా స్వప్న, ఉపాధ్యక్షురాలుగా అనిలా, సౌమ్య, సహాయ కార్యదర్శిగా రేణుక, సలహాదారురాలుగా యాదమ్మతోపాటు 23 మంది ని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధితోపాటు ఆశ కార్యకర్త సమస్యలపై అనేక పోరాటలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అదేవిధంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా 18 వేల ఫిక్స్ నిర్ణయించాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆశా వర్కర్ల సమ్మెను పట్టించుకోని కేటీఆర్ ఆశా వర్కర్లపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులకు ఆశా వర్కర్ల సమస్యలపై చిత్తశుద్ధి ఉన్నట్లుగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు.

శబరిమల పాదయాత్ర పూర్తిచేసిన అయ్యప్ప స్వాములు
స్వాగతం పలికి ఘనంగా సన్మానించిన అయ్యప్ప స్వాములు

అయ్యప్పను సన్మానిస్తున్న తోటి స్వాములు

తాండూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరు నుండి శబరిమలకు పాద యాత్రగా వెళ్లి శబరీషుని దర్శించుకొని తిరిగి వచ్చిన అయ్యప్ప స్వాములకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. తాండూరు నుండి సుమారు 20మంది అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. 1200కిలో మీటర్ల పాదయాత్రగా వెళ్లి శబరీశుని దర్శించుకొని క్షేమంగా తాండూరుకు చేరుకున్నారు. శుక్రవారం తాండూరులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో పాదయాత్రగా వెళ్లి వచ్చిన కౌన్సిలర్ వరాల శ్రీనివాస్‌రెడ్డిని అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించారు. అదేవిదంగా పాతతాండూరు మణికంఠ ఆశ్రమం నుండి పాదయాత్రకు వెళ్లి వచ్చిన గోవింద్, శ్రీకాంత్ స్వాములను అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పాత తాండూరు వెంకటేశ్వర దేవాలయం వరకు రథంపై శోభయాత్రగా తీసుకువెళ్లి సన్మానించారు.



బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ చంప్ల నాయక్

ఉపాధ్యాయులు విధులు ప్రజలు గుర్తించే విధంగా నిర్వర్తించాలి
ఎంఈఓ చంప్ల నాయక్

తలకొండపల్లి డిసెంబర్ 13, ప్రభాతవార్త: ఉపాధ్యాయుల బదిలీ సమావేశం లో ఎంఈఓ చంప్ల నాయక్ తలకొండపల్లి మండలంలోని మెదక్ పల్లి గ్రామంలో ఉపాధ్యాయుల బదిలీ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన బదిలీ సమావేశానికి తలకొండపల్లి ఎంఈఓ చెంప్లా నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా చంప్ల నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిజాయితీగా నిర్వర్తిం చి ప్రజలు గుర్తించే విధంగా పనిచేయాలని తలకొండపల్లి ఎంఈఓ చెంప్ల నాయక్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు బదిలీపై వెళ్లడం సహజమేనని, తను పనిచేసిన చోటును ప్రజలు గుర్తుంచుకునే విధంగా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. మెదక్ పల్లి గ్రామంలో ఉపాధ్యాయుల బదిలీ గ్రామస్తులందరి సమక్షంలో జరగడం అభినందనీయమన్నారు. ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయుల పనితీరుని దర్శమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. మండలంలోని అందరూ ఉపాధ్యాయులు తమ విధుల పట్ల జాగ్రత్త తో ఉండి ప్రభుత్వానికి గ్రామస్తులకు మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని ఆయన కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రమేష్ రెడ్డి, శోభారాణి లను గ్రామ స్తులం దరూ పేరుపేరునా ఉపాధ్యాయులను స్మరిస్తూ ప్రతి ఒక్కరు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సం తోష్, ఉపాధ్యాయులు కవిత, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రమే ష్ రెడ్డి, శోభారాణి, యుటిఎఫ్ జిల్లా నాయకులు రాములు, మండల అధ్య క్షులు విష్ణు కుమార్ రాజు, మాజీ ఉపసర్పంచ్ నరేష్ రాజ్, పాఠశాల చైర్మన్ రమా దేవి, పాఠశాల కమిటీ సభ్యులు దరువుల శంకర్, విష్ణు గౌడ్, వార్డు సభ్యులు రాజు, ఈశ్వర్ గౌడ్ ,మార్చి మల్లయ్య, తిక్కల మల్లయ్య, అంగన్వాడి జయము, గ్రామ స్తులు అమృత, శ్రీశైల, హనుమమ్మ, జంగమ్మ, మంజులతో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సాయిలు గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు
సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

సాయిలు గౌడ్ అంతిమ యాత్రలో లక్ష్మీ నరసింహారెడ్డి, గ్రామ ప్రజలు

కడ్తాల్ డిసెంబర్ 13, ప్రభాత వార్త : కడ్తాల్ మండలం చరికొండ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జేల్ల సాయిలు గౌడ్ ఆదివారం ఉదయం అనారోగ్యంతో చరికొండ గ్రామంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ జోగు వీరయ్య పలువురు స్థానిక నేతలతో కలిసి చరికొండ గ్రామంలో సాయిలు గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు మలిదశ ఉద్యమంలో చరికొండ గ్రామం నుంచి సాయిలు కీలకంగా వ్యవహరించేవారని కడ్తాల్ మండల ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. సాయిలు గౌడ్ నాయకత్వ లక్షణాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. సాయిలు మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు అని, బిఆర్ఎస్ పార్టీ ఒక మంచి కుటుంబ సభ్యుడిని కోల్పోయింది అని అన్నారు. సాయిలు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని,.వారి ఆశయ సాధనలో అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చరికొండ మాజీ సర్పంచ్ లాల్కోట భారతమ్మ నరసింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాములు గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య గౌడ్,దర్గయ్య, గోపాల్, లక్ష్మయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు అధికారులు సన్నద్ధం

ఎంపీడీవో నరేందర్ రెడ్డితో హౌసింగ్ డిఈ వెంకటేశ్వరరావు ఏఇ చంద్రయ్య

యాచారం డిసెంబర్ 13 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలో గత 11 సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇళ్లకు నోచుకోని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకం వరించనుంది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో హౌసింగ్ డిఈ వెంకటేశ్వర రావు,ఏఇ చంద్రయ్య లతో కలిసి గ్రామ కార్యదర్శులకు ట్యాబ్ శిక్షణ ఇస్తూ సమావేశం నిర్వహించారు. యాచారం మండలం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 13727 దరఖాస్తులకు సంబంధించిన వారి పూర్తి వివరాలు త్వరలో సేకరించి ఉన్నత అధికారులకు పూర్తి వివరాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పూర్తిగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎన్నిక ప్రక్రియ ఉంటుందని సాంకేతిక అంశాలపై గ్రామ పంచాయతీ సెక్రటరీ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

మీసాల తండాలో హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం

స్వాములతో డాక్టర్ జ్యోతి జైపాల్ నాయక్ కుటుంబ సభ్యులు

యాచారం డిసెంబర్ 13 ప్రభాతవార్త అన్నదానం మహాదానమని స్వాములకు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ నేనవత్ జ్యోతి జైపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని కేస్లి తండా అనుబంధ గ్రామమైన మీసా తండాలోనీ ఆంజనేయ స్వామి ఆలయంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో హనుమాన్ గాయత్రీ మాహయజ్ఞం ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో అయ్యప్ప, ఆంజనేయ స్వామి స్వాములతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం ఎల్లవేళలా ఉంటుందన్నారు.

సీపీఐ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

షాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : సీపీఐ పార్టీ వందేళ్ల ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శుక్రవారం షాబాద్‌లో 2025 పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో దోపిడి, ఆరాచకాలకు వ్యతిరేకంగా 1925 డిసెంబర్ 26న భారతదేశంలోని కాన్పూర్ నగరంలో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనన్నారు. ఏ దిక్కు లేని వారికి కమ్యూనిస్టు పార్టీ దిక్కు అన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీలో మనమందరం ఉన్నందుకు గర్వపడాలన్నారు. పేదల తరపున పోరాడేది సీపీఐ పార్టీనే అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నక్కలి జంగయ్య, నాయకులు రాములు, నారాయణ, మధు, నర్సింలు, శ్రీనివాస్, రుక్కయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు టీషర్టు, ట్రాకులు అందజేసిన కౌన్సిలర్

శంషాబాద్. డిసెంబర్ 13. ప్రభాతవార్త శంషాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని 100 మంది విద్యార్థులకు శంషాబాద్ నాలుగవ వార్డు కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ టీ షర్టులు. ట్రాకులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీలలో భాగంగా జరుగుతున్న టోర్నమెంట్లో పాల్గొంటున్న విద్యార్థినీ విద్యార్థులకు వాటిని శుక్రవారం అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి సమక్షంలో వాటిని విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల కనీస అవసరాలు తీర్చడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రతి విద్యార్థి క్రీడల్లో తమ ప్రతిభను చాటాలని జహంగీర్ ఖాన్ సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ లక్ష్మణ్ నాయక్. సమ్మద్ ఇమాద్ ఇమామ్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి
డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, డిసెంబర్ 13, ప్రభాత వార్త: కడ్తాల్ మండల కేంద్రంలో శివాలయ దేవాలయంలో మహా పడిపూజ మహోత్సవాన్ని గురుస్వామి భీమ్ సార్, నార్లకంటి శ్రీశైలం స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భక్తితోనే శాంతి మార్గం ఏర్పడుతుందని అన్నారు. అభిషేక పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే మహోత్సవంలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, అయ్యప్ప స్వామి నామస్మరణతో సందడి నెలకొంది. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన తప్పక కలిగి ఉండాలని అన్నారు. అయ్యప్ప స్వామి ఆచరించే నియమాలు భక్తులను నీతినిష్టలకు ప్రేరేపిస్తాయన్ని అన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది స్వాములు మాలధారణ చేసుకొని 41రోజులు కఠిన దీక్ష నియమాలు పాటిస్తూ స్వామి అనుగ్రహంకు పాత్రులు అవుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒకసారి అయ్యప్ప మాల ధరించి స్వామి సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మరియు స్వాములు శేఖర్ స్వామి, వెంకటేష్ స్వామి, ప్రవీణ్ స్వామి, యాదయ్య స్వామి, శ్రీశైలం స్వామి, వినయ్ స్వామి, గణేష్ స్వామి, మహేష్ స్వామి మరియు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త: ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మన ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు గ్రామానికి చెందిన పలువురికి ఈరోజు సీఎంఆర్ చెక్కులు తన క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొకురి ప్రభాకర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించుకొని హాస్పిటల్ బిల్స్ ప్రభుత్వానికి ఆన్ లైన్‌లో అప్లై చేసుకున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వం వారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన చెక్కులను ఈరోజు అందించడం జరిగింది కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి గారు చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి యాదయ్య రాంపూర్ మాజీ ఎంపిటిసి టి. వెంకటయ్య వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు టి విష్ణు గౌడ్ నాయకులు కృష్ణారెడ్డి, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో సి.సి.కెమెరాల ఏర్పాటు

రాజేందర్ రెడ్డిని సన్మానిస్తున్న పట్టణ సి.ఐ విజయ్‌కుమార్

షాద్‌నగర్, ప్రభాతవార్త, డిసెంబర్ 13 : షాద్‌నగర్ నియోజకవర్గంలోని చటాన్‌పల్లిలోని హనుమాన్ దేవాలయంతో పాటు పోచమ్మ ఆలయంలో సి.సి. కెమెరాలను ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన మున్సిపల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చేగూరి రాజేందర్ రెడ్డి సి.సి కెమెరాల కోసం ఆర్థిక సహాయాన్ని అంది చారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణ సి.ఐ.విజయ్ కుమార్ రాజేందర్ రెడ్డిని అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య, అర్జున్, లక్ష్మణ్,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలి

బొంరాస్‌పేట్,డిసెంబర్13,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆప్రమపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని,ప్రస్తుతం పని చేస్తున్న వారికి బేసిక్‌పే అమలు చేయాలని బోట్లోనితాండ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు యూటీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావా రవిని కోరారు.ఆశ్రమ పాఠశాలలో సూమారుగా 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నమని ఈ ఉద్యోగం రెగ్యలరైస్ అవుతుందని ఇతర ఉద్యోగాలను సైతం వదులుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం తమ సమస్యలపట్ల నిర్లక్ష్యం చేస్తున్నరని ఈ విషయంను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిస్కరించాలని వారు కోరారు.బేసిక్‌పే చెల్లించి అమలు జరిపే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకువస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిల్లా నాయకులు శివరాజ్,మల్లేష్,వెంకటయ్య, శరణప్ప,ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమురయ్య
మండల కురుమ సంఘం నాయకులు కుమార్, గోవింద్ శేఖర్

నందిగామ డిసెంబర్ 13 ప్రభాతవార్త తెలంగాణ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అమరుడైన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య సేవలు మరువలేనివని నందిగామ మండల కురుమ సంఘం నాయకులు జంగిల్ కుమార్,గోవింద్ శేఖర్ లు స్పష్టం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేది శనివారం మధ్యాహ్నం హైదరాబాదులోని కోకాపేట్ లో నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య కురుమల ఆత్మగౌరవ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి కురుమలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

సిడి తండాలో.. నర్సరీ కోసం ..

సిడి తాండ పరిసరాల్లో నర్సరీ కోసం సిద్ధం చేస్తున్న రూట్ వేటర్, మహిళా కార్మికులు

నందిగామ డిసెంబర్ 13 ప్రభాతవార్త నందిగామ మండలం సిడితండ గ్రామపంచాయతీలో నర్సరీ కోసం పనులు చక చక సాగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శిఎం రవీందర్ శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్ కూలీల చేత ఎర్రమట్టిని సేకరించి వర్మి కంపోస్ట్, డిఎపి ఎరువులు వేసి రూట్ వేటర్ ద్వార మిక్సింగ్ చేశారు. ప్రధానంగా వేప, కానుగ, జామ, దానిమ్మ, నేరడు, గోరింటాకు, నీలగిరి తదితర మొక్కల విత్తనాలు విత్తడం కోసం సిద్ధం చేస్తు న్నారు, పర్యావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛమైన ప్రాణవాయువు ఇచ్చే మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కారో బార్ జటావత్ శ్రీనివాస్ నాయక్, ఎన్ఆర్ఈజీఎస్ మహిళా కార్మికులు, పారిశుద్ధ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీల అమలుపై వివరాల సేకరణ

బండకుంట తండాలో వివరాలు సేకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నందిగామ డిసెంబర్ 13 ప్రభాత వార్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల దరికి చేరుతున్నాయా? లేదా? అయితే ఏ పథకాలు లబ్ధి పొందుతున్నారనే విషయమై, అర్హత కలిగి లబ్ధి పొందని వారి వివరాలను సేకరించే పనిలో పడ్డారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో, బండగుంట తండాలో కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీ పథకాల అమలుపై గడపగడపకు తిరిగి లబ్ధిదారుల నుండి వివరాలు సేకరించారు. లబ్ధిదారుల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. షాద్నగర్ ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహులు, కాంగ్రెస్ నాయకులు బొమ్మగల్ల నర్సింలు, శివగళ్ళ సుమన్, ఎర్రగారి రమేష్, గోవింద్ నాయక్, కోర్ల గోపాల్ ఉన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

విద్యార్థులు తయారు చేసిన వంటకాలను వీక్షిస్తున్న డైరెక్టర్లు

షాద్‌నగర్, ప్రభాతవార్త, డిసెంబర్ 13 : శుక్రవారం పట్టణంలోని అభ్యాస్ హైస్కూల్‌లో విద్యార్థులు ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వయంగా వంటలు చేసి తోటి విదార్థులకు తినిపించారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయ వంటకాలను ఎంచుకొని ఉత్సాహంగా విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్‌

చైర్మన్ యాట గీత నరసింహా కు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్

ప్రహరీ గోడ కట్టి.. పందుల బెడదను తీర్చండి

ఆమనగల్లు, డిసెంబర్ 13, ప్రభాతవార్త: వర్షాల కారణంగా కూలిన ప్రహరీ గోడతో ఏర్పడిన దారి గుండా పందులు యదేచ్ఛగా సంచరిస్తూ గుర్రం గుట్ట కాలనీ ప్రజలను ఇబ్బందుల కు గురి చేస్తున్నాయని మున్సిపాలిటీ ఆరో వార్డు కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహకు ఫిర్యాదు చేశారు. కూలిన ప్రహరీ ని తిరిగి నిర్మించి పందుల సంచారాన్ని అరికట్టాలని ఆమె కోరారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డులోని చైర్మన్ ఛాంబర్లో కాలనీవాసులతో కలిసి కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ చైర్మన్ యాట గీత నరసింహాను కలుసుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం గుట్టలో ఎదురవుతున్న పందుల సమస్యను చైర్మన్ కు వివరించారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. సందర్భంగా కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ మాట్లాడుతూ పందుల పెంపకం దారులు వ్యర్థాలను తీసుకువచ్చి మార్కెట్ యార్డులో పందులకు డంపింగ్ చేస్తూ పందుల నివాస కేంద్రంగా తయారు చేశారని, అవి అక్కడే తిష్ట వేసి ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయన్నారు. భారీ వర్షాలకు కూలిన ప్రహరి గుండా పందులు కాలనీ లోకి ప్రవేశిస్తూ ప్రజలకు ఇబ్బందికరంగా తయారయ్యాయని అన్నారు. పందులే కాకుండా అప్పుడప్పుడు విషపురుగులు సైతం కాలనీలకు రావడం భయాందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రహరీ గోడ నిర్మించి సమస్యకు పరిష్కారానికి చొరవ చూపాలని కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ కోరారు. కౌన్సిలర్ వెంట కాలనీవాసులు పాలాది శ్రీనివాస్, లింగంపల్లి అశోక్, తోట మల్లేష్,తోట నందు, శ్రీశైలం యాదవ్, బ్రహ్మం, మైకం వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రకాష్, నరసింహ గౌడ్, గంజి శ్రీను, శ్రీనివాస్ చారి లు ఉన్నారు.

డివిజన్ కేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపండి

ఆమనగల్లు, డిసెంబర్ 13, ప్రభాతవార్త: ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నేత గుర్రం కేశవులు శుక్రవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవిని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రధానంగా ఆమనగల్లు మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కేశవులు ఎంపీకి వివరించారు. నాలుగు మండలాలకు ప్రధాన కూడలి, పూర్వపు సమితి కేంద్రమైన ఆమనగల్లు మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఎంపీ మల్లు రవిని కోరారు. రంగారెడ్డి జిల్లాలో వీలీనం తరువాత ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల మండలాలు డివిజన్ కార్యాలయాల సేవలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలో డివిజన్ కార్యాలయాలు. ఆర్డీవో, ఎస్టిఓ, సబ్ రిజిస్టర్, ఆర్టీవో, ఏసీపీ కార్యాలయాలతో పాటు, ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి పేదలకు ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, ఆమనగల్లు పేరుతో గురుకుల పాఠశాల షాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు, తిరిగి ఆమనగల్లుకు తెప్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయాలని, డిగ్రీ కళాశాల భవనం నిర్మించాలని, పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసి ఆమనగల్లు మండలాన్ని విద్య హబ్‌గా మరిస్తే నాలుగు మండలాలకు సౌకర్యవంతంగా ఉంటు ందన్నారు. కేశవులు తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని కోరినట్లు కేశవులు తెలిపారు. అలాగే పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు పెంపొందించాలని కేశవులు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ మల్లు రవి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఆమన గల్లులో అన్ని ప్రభుత్వ డివిజన్ కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తా నని హామి ఇచ్చినట్లు కేశవులు తెలిపారు.

ఎంపీ మల్లురవిని సన్మానిస్తున్న గుర్రం కేశవులు

ఈనెల 17న జాతీయ పెన్షనర్ దినోత్సవం

ఆమనగల్లు, డిసెంబర్13, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో డిసెంబర్ 17న జాతీయ పెన్షనర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి అన్నారు. ఎస్టీయూ, లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. పట్టణంలోని ఎస్టీయూ భనవంలో జరిగే జాతీయ పెన్షనర్ దినోత్సవ కార్యక్రమంలో ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల మండలాల పెన్షన్‌దారులు పాల్గొంటారని పురుషోత్తంరెడ్డి తెలిపారు. ఈసంధర్భంగా పెన్షనర్‌లు ఎదుర్కుంటున్న సమస్యలపై చర్చించడమే కాకుండా 80 ఏళ్ళు దాటిన పెన్షనర్‌లకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు.

అంతర్జాతీయ కరాటే విజేతలకు ఎస్ఐ అభినందన

కరాటే విద్యార్థులను అభినందిస్తున్న ఎస్సై వెంకటేశ్

ఆమనగల్లు, డిసెంబర్13, ప్రభాతవార్త: అంతర్జాతీయ కరాటే పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి విజేతలుగా నిలిచిన కరాటే విద్యార్థులను ఆమనగల్లు ఎస్సై బి.వెంకటేశ్ శుక్రవారం పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. సోను కరాటే అకాడమీ శిక్షకురాలు సోను ఆధ్వర్యంలో అంతర్జాతీయ పోటీలో బంగారు పతకాలు సాధించిన ప్రణవి, దీక్షిత, శ్రవంతి, పింకీ, అరుణ, ఆస్మిక, ఇందూ, పల్లవి, గాయత్రి, నిహారిక, జస్వికలతోపాటు సిల్వర్ పతకాలు సాధించిన వైశాలి, అశ్వినీలతో కలిసి ఎస్సైని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా విషయం తెలుసుకున్న వెంకటేశ్ బాలికలను ప్రత్యేకంగా అభినందించారు. కరాటే ఆత్మరక్షణతోపాటు దేహదారుడ్యానికి దోహద పడుతుందన్నారు. అమ్మాయిలు కరాటేలో రాణించడం ఎంతో సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈసందర్భంగా అకాడమీ మాస్టర్ సోనును ఎస్సై వెంకటేశ్ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులు క్రమశిక్షణ సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలి

చిన్నశంకరంపేట,డిసెంబర్ 13,ప్రభాతవార్త: జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యార్థులు క్రమ శిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలని జంగరాయి ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయురాలు నాగ సుజాత సూచించారు. నో బ్యాగ్ డే సందర్భంగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు ఆట,పాటల పోటీలను నిర్వహించారు. పాఠశాలకు వంద శాతం హాజరైన విద్యార్థులకు ఆటల పోటీలు, హోంవర్క్, పరిశుభ్రత, ప్రార్థన, క్రమశిక్షణ వంటి అంశాల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థులను ఎంపిక చేశారు. అనంతరం వారికి ధర్పల్లి, సూరారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు,సాయిరెడ్డి చేతుల మిదుగా బహుమతులు అందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు నాగసుజాతను వారు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేఖ, భాగ్యలక్ష్మీ, మస్తాన్, బాబా, స్వామి, సతీష్,నరేందర్‌లు పాల్గోన్నారు

కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో నిర్వహించిన ఉచితవైద్య శిబిరంలో పాల్గొన్న సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ సభ్యులు

ఉచిత వైద్యశిబిరంలో వందమందికి వైద్యసేవలు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 13, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ కొర్రెములలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరంలో వంద మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు రేనోవా ఆస్పత్రి వైద్య సిబ్బంది తెలిపారు. మున్సిపల్ పరిధిలోని కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో రోగులకు కంటిపరీక్షలు, కార్డియాలాజిస్ట్, ఆర్థోసర్జన్, స్త్రీల వైద్యనిపుణులు, షుగర్ వైద్యపరీక్షలు, బీపీ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్, తెలంగాణ సినీయర్ సిటిజన్ అసోసియేషన్ సుప్రభాత్ టౌన్‌షిప్ యూనిట్ అధ్యక్షుడు బంగారి రాజయ్య, వైద్యులు డాక్టర్ జవహర్, హిమాకాంత్, శైలజ, స్థానిక నాయకులు చుక్కల నర్సయ్య, కొట్టే మల్లయ్య, ప్రభాకర్, ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగినాల శుభ్రం చేసే పనులు ప్రారంభం

శంషాబాద్. డిసెంబర్ 13. ప్రభాతవార్త శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో నుండి వెళ్తున్న ఫిరంగినాల చెత్త చెదారం ఉరికి నీటితో నిలిచిపోవడంతో పాటు కాల్వపై పెద్ద ఎత్తున పిచ్చి మొగ్గలు మొలిచి క్రిమి కీటకాలకు ఈగలకు దోమలకు ఆవాసంగా మారిందని స్థానిక కౌన్సిలర్ ఆరేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దీని కారణంగా విష జ్వరాలు ప్రబలి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫిలాంగినాల కారణంగా స్థానిక ప్రజలు విపరీతమైన విష జ్వరంలకు గురవుతున్నందున వీటిని శుభ్రం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. విష జ్వరాల నుండి ప్రజలకు విముక్తి కలిగించడం కోసం దీనిని శుభ్రం చేయిస్తున్నట్లు పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు కొండ పరమేష్ గౌడ్. రాచమల్ల సురేష్ కుమార్. దొడ్డే పెంటయ్య. కొండ దర్శన్. కొండ శంకర్ గౌడ్. నాగరాజు. నవీన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

పూర్వవిద్యార్థుల ఆత్మీయసమేళనం

మొయినాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 సంవత్సరంలో పదోవతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరుపుకున్నారు, 26 సంవత్సరాల తరువాత బాల్యస్నేహితులంతా కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు, మండలంలోని ఓ ఫామ్‌హౌస్‌లో వారందరు కలిసి బాల్యంలో జరిగిన పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని, ఒకరినోకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారడు, ఒకోక్కరు వేరు,వేరు దారులో, వివిధ రంగాల్లో స్థిరపడి స్నేహితులమంటే ఎదురయినప్పుడు పలకరించుకోవడం కాదని, వారి వారి స్థితులను బట్టి ఒక్కరినోకరు సహకరించుకోవాలని నిర్ణయించుకున్నారు, వారి కంటు ఒక గ్రూప్‌ను ఏర్పాటుచేసుకొని ఎప్పటికప్పుడు ఇక నుండి అప్పుడప్పుడు అందరికి వీలుగా ఉన్న సమయంలో కలుసుకుంటే బాగుంటుందని అందరు కలిసి ఒక నిర్ణయం తీసుకొని, వారి బాల్యంలో చదువుచెప్పిన గురువులను గుర్తుచేసుకున్నారు, ఈ రోజు సమాజంలో గౌరవంగా జీవిస్తున్నామంటే ఆ నాడు మన గురువులు చెప్పిన బోధనలే అందుకు కారణమని గురువులను గుర్తుచేసుకున్నారు,

ఇసుక అక్రమ రవాణపై ఉక్కుపాదం

జిల్లా ఎస్పి నారాయన్‌రెడ్డి

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పి నారాయన్‌రెడ్డి

యాలాల, డిసెంబరు 13, ప్రభాతవార్త: అక్రమ ఇసుక రవాణపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పి నారాయన్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పి నారాయన్‌రెడ్డి యాలాల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ అనుమతుల పేరిట అడ్డగోలుగా అక్రమంగా ఇసుక దందా నడవడం దమ దృష్టికి వచ్చిందన్నారు. యాలాల మండలంలో నేరాల సంఖ్య బాగా తగ్గిందని అన్నారు. భూతగాదాలు ఇతర చిన్న చిన్న గొడవలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కోకట్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీలను తాండూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చేలా ప్రతిపాదనలు పంపించాలని తాండూరు డిఎస్‌పి బాలకృష్ణారెడ్డికి ఆదేశించారు. రాజీవ్ గృహకల్ప,ఇందిరమ్మ కాలనీలను తాండూరు పిఎస్ పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్‌పితో పాటు తాండూరు పట్టణ సిఐ సంతోష్ కుమార్, ఎస్ఐ గిరన్న సిబ్బంది తదితరులు ఉన్నారు.

వర్క్‌రూట్ డీట్ ప్లాట్‌ఫారమ్ లోగో ఆవిష్కరణ

వర్క్రూట్ ఏఐ ఆధారిత కెరీర్ మరియు రిక్రూట్‌మెంట్ ప్లాట్ఫారమ్ నుంచి తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ప్లగ్టిప్ చొరవ అయిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్)కి విశ్వసనీయ భాగస్వామిగా ఉంది. సంవత్సరాలుగా వర్క్ రూట్ ప్రాంత అభివృద్ధి చెందింది. మరియు ఉప్పుడు డీట్ ప్రత్యేక సాంకేతిక భాగస్వామిగా పనిచేస్తుంది.

రహదారి భద్రతపై అవగాహన

రహదారి భద్రత కోసం కొసాగుతున్న ఈ నిబద్ధతలో భాగంగా హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా శుక్రవారం తెలంగాణలోని సిద్దిపేటలో రహదారి భద్రతపై అవగాహన ప్రచారాన్ని నిర్వహించింది. ఈ చొరవ కేంద్రీయ విద్యాలయ మరియు సహస్ర హైస్కూల్ నుంచి 2200 మంది విద్యార్థులు మరియు సిబ్బందికి చక్కని అవగాహన అధించింది.

లాల్‌గడిమలక్‌పేట్‌లోని భగీరథ్ బాలల వికాస అంగన్‌వాడి కేంద్రాలలో 16వ వార్షికోత్సవంను పురస్కరించుకుని ఘనంగ సంబరాలను జరుపుకున్న దృశ్యం

ఘనంగా వార్షికోత్సవ సంబరాలు

శామీర్‌పేట, డిసెంబరు 13, ప్రభాతవార్త

హెచ్‌బిఆర్ వారి ఆధ్వర్యంలో భగీరథ బాలల వికాస కేంద్రాలు (అంగన్‌వాడి కేంద్రాలు)లా 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగ సంబరాలను జరుపుకున్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్‌లోని భగీరథ్ బాలల వికాస్ అంగన్‌వాడి కేంద్రాల 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంబరాలను ఘనంగ జరుపుకున్నారు. వీరి ఆధ్వర్యంలో 28అంగన్‌వాడి సెంటర్లలో 550మంది పిల్లలకు ప్రతి రోజు 160ఎంఎల్ పాలు, అరటిపండు, మిల్లెట్ ట్రూగుడ్ చిక్కి, మూడు జతల యూనిఫార్మ్స్, బర్త్‌డే గిఫ్ట్స్, అంగన్‌వాడి కేంద్రాలకు అవసరమైన అన్ని వస్తువులను, సౌకర్యాలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏ పిల్లవాడు కూడ ఫౌష్టికాహారం లోపంతో ఉండకూడదు, బాధపడకూడదన్న ఉద్దేశ్యంతో గొప్ప యజ్ఞాన్ని చేపట్టటం జరిగిందన్నారు. పిల్లలు తల్లిదండ్రులతో సంబరాలను వారు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, సిఎస్ఆర్ జనరల్ మేనేజర్ హనూష్ సూర్పనేని, శామీర్‌పేట హెచ్‌బిఎల్ తరపున కిరణ్‌బాబు, కృష్ణప్రసాద్, దేష్ముఖ్, ఫణికుమార్, అంజనేయులు, శ్రీధర్, సాయికుమార్, సిఎస్ఆర్ సిబ్బంది, సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవా కార్యక్రమాలు ముగింపు

శామీర్‌పేట, డిసెంబరు 13, ప్రభాతవార్త

కేశ్వాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శ్రీనిధి కళాశాల ఎన్ఎస్ఎస్ గ్రామ వికాస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు ముగింపు, వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనిధి కళాశాల విద్యార్థుల సేవా కార్యక్రమాలు ఏడు రోజుల పాటు జరిగి ముగిశాయి. చివరి రోజున పాఠశాల ఆవరణలో ఘనంగ వేడుకలను నిర్వహించారు. సేవా కార్యక్రమాలను నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వికాస్ ప్రోగ్రామ్‌లో సేవాకార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను మూడుచింతలపల్లి ఎంపిడిఓ కెఎల్ వత్సలాదేవి పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వత్సల దేవితో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జున్, శ్రీనిధి కాలేజ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రీతిజీవన్, వివిధ శాఖల ముఖ్యులు, ప్యాకల్టీస్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కప్ విజేతలకు బహుమతుల అందజేత

ఘట్‌కేసర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త: క్రీడాకారుల్లో నైపుణ్యతను పెంపొందించేందుకు ఆటలపోటీలు దోహదపడుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్ మైదానంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ క్రీడాపోటీల ఎంపిక ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని గెలుపొందిన జట్లకు ట్రోఫీలను అందజేశారు. బాలుర విభాగంలో కబడ్డీలో ఘట్‌కేసర్ గురుకుల్ జూనియర్ కళాశాల విద్యార్థులు గెలుపొందగా ద్వితీయ స్థానంలో ఎన్ఎఫ్‌సీనగర్ విద్యార్థులు నిలిచారు. ఖోఖో పోటీల్లో అంకుశాపూర్ జట్టు గెలువగా ద్వితీయ స్థానంలో అవుషాపూర్ జట్టు వచ్చింది. వాలీబాల్‌లో మర్రిపల్లిగూడ విజయం సాధించగా ఘట్‌కేసర్ రన్నరప్‌గా నిలిచింది. బాలికల విభాగంలో కబడ్డీ మొదటి స్థానం కొండాపూర్, ద్వితీయ స్థానం అంకుశాపూర్, ఖోఖోలో అంకుశాపూర్ గెలుపొందగా కొండాపూర్ రన్నరప్‌గా నిలిచింది. వాలీబాల్‌లో కొండాపూర్ జట్టు గెలుపొందగా ఎదులాబాద్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈసందర్భంగా విజేత జట్లకు మున్సిపల్ చైర్‌పర్సన్ చేతుల మీదుగా ట్రోఫీలు, బహుమతులను అందజేశారు. సీఎం కప్ ద్వారా ఉత్తమ ఆటతీరును ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ఎంఈఓ శ్రీధర్, క్రీడల జోనల్ కార్యదర్శి పి.శ్రీరాములు, మేడ్చల్‌టిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, వాజీద్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫారూఖ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి రమేశ్, పీఈటీలు లక్ష్మి, నాగేశ్, యాదలక్ష్మి, ఎన్ఎస్ఎస్‌యుఐ మేడ్చల్ అధ్యక్షులు చందుపట్ల సాయిచరణ్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు వివి.వెంకటనారాయణ, నాయకులు నర్సింగ్‌రావుచ అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

దోమ, డిసెంబర్ 13 ప్రభాతవార్త దోమ మండల మాజి వైస్‌యంపిపి బంగ్లయా దయ్యగౌడ్, సినియర్ జర్నలిస్ట్ వెంకటయ్య తల్లి బంగ్లఅనుసూయ ఆరురోజుల క్రితం మరణించింది. విషయం తెలుసుకున్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి శుక్రవారం నాడు దోమలోని వారి ఇంటికివెళ్ళి కుటుంబ సభ్యులను పరమార్శించారు.కుల్కచర్ల మండలము తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన మనోహర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత దోమ మండల మునకు రావడంతో దోమ మండల నాయకులు స్వాగతం పలికి ఆహ్వానించారు. ఆయన వెంట దోమ మండల మాజి జడ్‌పిటిసి లక్ష్మయ్య, మాజియంపిపి రాజగోపాలాచారి, కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మెన్ కనకం మొగులయ్య, మాజిఎం పిటిసి రాంలాల్, శ్రీనివాస్‌రెడ్డి, బాస్పల్లి కావటి శ్రీనివాస్,సురేశ్‌గౌడ్, యాదయ్య గౌడ్, జాకారం నారాయణ, కొసునం నరెందర్‌రెడ్డి,తెలుగు హన్మంతు, నీలివెంకటయ్య, బెస్తలక్ష్మన్, ఉదన్‌రావుపల్లి శ్రీనివాస్‌యాదవ్, పాల్గోన్నారు.

నిరుపేదలకు వరం సిఎం సహాయనిధి

చిన్నశంకరంపేట,డిసెంబర్ 13,ప్రభాతవార్త: నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిందని కాంగ్రెస్ యూత్ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి,కుమ్మరి ప్రవీణ్‌లు అన్నారు. మండల పరిధి ధర్పల్లి గ్రామానికి చెందిన కటికె విష్ణుదాస్, ఉప్పరి రాజు ఆనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ నాయకులు రాజుకు రూ.17వేల రుపాయల చెక్కు, విష్ణుదాస్‌కు రూ.60వేల రుపాయల చెక్కులు మంజూరు కాగా వారికి అందిచారు. రాజు,సుధాకర్,కాశిం,వినోద్,మహేష్ పాల్గోన్నారు.

జిల్లా స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 13,ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గురుకుల పాఠశాల విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పెర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తలిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటిపి నరేష్, పీడి ప్రవీణ్‌కుమార్, శేఖర్, నాగేశ్వర్, ఇందిరా, ఉమామహేశ్వరి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

శివమారుతిదేవాలయంలో అయ్యప్ప స్వాములకు బిక్ష

షాద్‌నగర్, ప్రభాతవార్త, డిసెంబర్ 13 : షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల బిక్ష కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ పాల్గొని స్వాములకు బిక్షను వడ్డించారు. మున్సిపల్ చైర్మెన్ కె.నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బిక్ష సేవా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ప్రతి యేటా శ్రీ శివ మారుతి దేవాలయంలో వందలాది మంది అయ్యప్ప స్వాములకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని, నిరంతరంగా కొనసాగిస్తున్న దాతకు, నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. భగవంతుని సేవలో భాగస్వాములయ్యే ప్రతి వారిపై స్వామివారి కృప ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, యుగంధర్, రేటికల్ నందీశ్వర్, శ్రీనివాస్ గౌడ్, అడ్డు, సత్యనారాయణ, అభిలాష్ పాల్గొన్నారు.

మద్దూర్ మల్లేష్‌ను పరామర్శించిన భీంభరత్

మద్దూర్ మల్లేష్‌ను పరామర్శిస్తున్న భీంభరత్

షాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామం మాజీ సర్పంచ్, షాబాద్ కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మెన్ మద్దూర్ మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ పరామర్శించి వారి యోగక్షేమలు తెలుసుకుని ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ప్రజలకు మరిన్ని సేవలందించాలన్నారు. ఈకార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు, మంగలి చెన్నయ్య, డీసీసీ జనరల్ సెక్రటరీ పామెన భార్గవ్‌రామ్, మాజీ సర్పంచ్‌